## ఎప్పటికీ పివి జీవితచరిత్ర మార్గదర్శకమే..




వివరాలు మెయిన్‌లో...


# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

శనివారం | 29 జూన్, 2024 | పేజీలు : 05


# ప్రాధాన్యత రంగాలకు రుణాలు

## ప్రతి ఒక్కరిని ప్రోత్సహించాలని కలెక్టర్ రాహుల్‌శర్మ దిశానిర్దేశనం



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** బ్యాంకర్లు నిర్దేశించిన రుణాలు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో 2024/25 జిల్లా వార్షిక రుణ ప్రణాళికను జిల్లా కలెక్టర్ ప్రకటించారు.వార్షిక రుణ ప్రణాళిక పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ బ్యాంకర్లు ప్రాధాన్యతారంగాలకు కేటాయించిన లక్ష్యాలను సాధించాలని తెలిపారు. 2023/24 ఆర్థిక సవత్సరంలో జరిగిన ప్రగతిపై బ్యాంకర్లతో డిసిసి, డిఎల్ ఆర్సి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన 2024/05 సంవత్సరంలో 2223.41 కోట్లు రుణ మంజూరుకు కమిటీ ఆమోదించిందని తెలిపారు. ఈ సందర్భంగా 12 రంగాలకు 1991.55 కోట్లు రుణాలు మంజూరు.లక్ష్యం కాగా 1453.32 కోట్లు రుణాలు మంజూరు చేసినట్లు తెలిపారు. పీఎం ఈజిపి లక్ష్యం 75 యూనిట్లుకు 243.74 కోట్లు లక్ష్యం కాగా 26 యూనిట్లు మంజూరు 96.31 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. 35354 మందికి 209.94 కోట్లు ముద్ర రుణాలు మంజూరు చేసినట్లు తెలిపారు. 2024/25 జిల్లా వార్షిక రుణ ప్రణాళిక లక్ష్యాలను సాధించే అంశంపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో కేటాయించున్న లక్ష్యం మేరకు వ్యవసాయ, చేపలు పెంపకానికి, పామా యిల్ సాగు, స్వయం ఉపాధి యూనిట్లు ఏర్పాటు, మహిళ స్వయం సహాయక సంఘాలు ద్వారా మహిళల ఆర్థికాభి వృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత నిస్తున్నదని, అట్టి ప్రాధాన్యత ను గుర్తించి మహిళా సంఘాలకు బ్యాంకర్లు రుణాలు మంజూరు చేయాలని సూచించారు. ఈ ఆర్థిక సంవత్సరం లో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా ఎస్.హెచ్.జి మహిళా సంఘాలకు రుణాలు మంజూరుకు సమిష్టిగా కృషి చేయాలని అన్నారు. వీధి వ్యాపారులకు మొదటి విడతగా మంజూరు చేసిన 10, 20 వేలు చెల్లించిన 186 మందికి ఒక్కొక్కరికి 50 వేలు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. మన జిల్లాను నీతి ఆయోగ్ యాస్పిరేషనల్ జిల్లాగా ప్రకటించిందని, అట్టి యాస్పి రేషన్ జిల్లాలో 50 కామన్ సర్వీస్ సెంటర్స్ ఏర్పాటు లక్ష్యం కాగా 40 ఏర్పాటు చేశారని, మిగిలిన 10 ఏర్పాటు చేయాలని సూచించారు. కామన్ సర్వీస్ సెంటర్స్ ఏర్పాటుకు 1.20 కోట్లు సబ్సిడీ మంజూరు చేసినట్లు తెలిపారు. రేగొండ లో బాంక్ బ్రాంచ్ ఏర్పాటుకు ప్రతిపాదనలు అందచేయాలని ఎల్డిఎం కు సూచించారు. జిల్లాలో చేపలు, డ్రాగేన్ పండ్ల తోటలు, గొర్రెలు పెంపకానికి. మంచి అవకాశాలున్నాయని బ్యాంకర్లు ఇట్టి యూనిట్స్ ఏర్పాటుకు రుణాలు మంజూరు చేయాలన్నారు. ఈ సమావేశంలో ఎల్డిఎం తిరుపతి, ఆర్బిఐ నోడల్ అధికారి ఆలీబాబా, నాబార్డు ఈజిఎం రవి, డిఆర్డిఓ నరేష్, వ్యవసాయ అధికారి విజయభాస్కర్, ఉద్యానవన శాఖ అధికారి సంజీవరావు, మత్స్యశాఖ అధికారి అవినాష్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# మౌన ముని పివి



వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి

**ప్రజాపక్షం/హన్మకొండ ప్రతినిధి :** తెలుగు జాతి ముద్దు బిడ్డ భారతదేశ మాజీ ప్రధానమంత్రి పీవీ నర్సింహారావు దేశానికి చేసిన మరువలేనివని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రజేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం హన్మకొండ లోని డీసీసీ భవన్‌లో బహుభాషా కోవిదుడు, గొప్ప రాజ నీతిజ్ఞుడు, మాజీ ప్రధానమంత్రి, తెలంగాణ ముద్దు బిడ్డ పీవీనర్సింహారావు జయంతి ఉత్సవాల్లో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రజేందర్‌రెడ్డి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ.. పీవీ నర్సింహారావు దేశంలో అనేక ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చి గొప్ప ఆర్థికవేత్తగా పేరు తెచ్చుకొని దేశానికి తన సేవలను అందించారన్నారు. దేశంతో పాటు కాంగ్రెస్ పార్టీకి ఎన్నో సేవలు అందించిన మహానుభావుడని అన్నారు. ఉమ్మడి రాష్ట్రం లో నాలుగవ ముఖ్యమంత్రిగా పని చేసి సేవలు అందించి పలు సంస్కరణలను తీసుకు వచ్చారని గుర్తు చేశారు. మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ,మాజీ ఎంపి,స్టేట్ ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, పిసిసి కార్యదర్శి ఈవి శ్రీనివాసరావు, పిసిసి సభ్యులు బత్తిని శ్రీనివాస్‌రావు, కార్పోరేటర్ వేముల శ్రీనివాస్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండి. అజీజ్ ఖాన్, బంక సరళ, మనస రాంప్రసాద్, గుంటి స్వప్న,బండారి జనార్ధన్, మేరి,నల్ల సత్యనారాయణ,మాజీ కార్పోరేటర్ నాగరాజు, గాండ్ల స్రవంతి, బంక సతీష్,రఘుపల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీల్లో నాణ్యమైన విద్య



జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

**ప్రజాపక్షం/మహబూబాద్ ప్రతినిధి:**అంగన్‌వాడి సెంటర్లలో నాణ్యమైన పూర్వ ప్రాథమిక విద్య అందించేందుకు సంబంధిత లైన్ డిపార్ట్మెంట్స్ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్ అన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో, జిల్లా సంక్షేమ శాఖ అధికారి వరలక్ష్మి, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 1437 అంగన్‌వాడి కేంద్రాలు ఉన్నాయని, అందులో పిల్లలకి యూనిఫాంస్టిచ్చింగ్ ఎంతవరకు వచ్చింది. అంగన్వాడీ కేంద్రాల ఆధునికీకరణలో భాగంగా పిల్లలకి ఆకర్షణీయంగా ఉండేందుకు కలరింగ్ వేసేందుకు ముందస్తు ప్రణాళిక చేయాలని ఆదేశించారు. ప్రతి నెలన విలేజ్ హెల్త్ న్యూట్రిషన్ శానిటేషన్ రోజును జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు.

# మావోయిస్టుల కదలికలపై అప్రమత్తం

**ప్రజాపక్షం/కాళేశ్వరం:** తెలంగాణ, మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో మావోయిస్టుల కదిలికలపై పోలీసులు అప్రమత్తంగా ఉండాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. కాళేశ్వరం పోలీసు స్టేషన్‌ను శుక్రవారం జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఆకస్మిక తనిఖీ చేశారు. జిల్లాలో మావోల ప్రాబల్యం ఉన్నందునమహారాష్ట్రసరిహద్దుప్రాంతం కావడంతో జాగ్రత్తగా ఉండాలని సూచించారు.మహారాష్ట్రలో మావోల కదిలికలు అధికంగా ఉండడంతో గోదావరి నది దాటి జిల్లా ప్రాంతాలకు చేరే అవకాశం ఉన్నందున నిఘా పెట్టాలన్నారు. ఫిర్యాదుదారుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు.



## సంపత్‌రావును పరామర్శించిన చల్లా



ప్రజాపక్షం/దామెర: ఎన్‌ఎస్‌ఆర్ గ్రూప్స్ అధినేత నాయినేని సంపత్‌రావు తండ్రి నాయినేని రామారావు ఇటీవల మృతిచెందగా శుక్రవారం పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సంపత్‌రావును కలిసి పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం రామారావు మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజాప్రతినిధులు, బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రామరాజుకు పురస్కారం



ప్రజాపక్షం/గజ్వేల్: గత 25సంవత్సరాలుగా ఆధ్యాత్మిక సేవలు చేస్తున్న రామకోటి రామరాజును తెలుగు వెలుగు జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ భక్తి రత్న అవార్డుకు ఎంపిక చేస్తూ గజ్వేల్ కు చెందిన రామకోటి రామరాజు పేరును శుక్రవారం ప్రకటించింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, ఒరిస్సా, మహారాష్ట్ర లలో వివిధ రంగాలలో ప్రతిభ కనబర్చిన వారికి జాతీయ స్థాయిలో పురస్కారాలను ఈనెల 30న ఆదివారం ప్రధానం చేయనున్నారు. ఈ మేరకు శ్రీరామ కోటి భక్త సమాజం వ్యవస్థాపక అధ్యక్షులు రామకోటి రామరాజుకు భక్తిరత్న జాతీయ గౌరవ పురస్కారానికి ఎంపిక చేసినట్లు సంస్థ చైర్మన్ పోలోజు రాజకుమార్ తెలిపారు.

## నిబంధనలు తప్పనిసరి

ప్రజాపక్షం/రేగోడు : వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడుపుకోవాలని మైనర్ బాలులకు వాహనం ఇవ్వద్దని వాహనం ఇచ్చిన వారి వెహికల్ సీజ్ చేసి కేసు నమోదు చేస్తామని, అల్లాదుర్గం సిఐ రేణుక తెలిపారు. శుక్రవారం రేగోడు పోలీస్ స్టేషన్ లో విలేకరులతో మాట్లాడారు. కొందరు వాహనాలకు నంబర్ ప్లేట్ లేకుండా తిరుగుతున్నారని, చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

# పెన్షన్ రివైజ్ కోసం జిఎంతో నాయకులు భేటీ

ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : భూపాలపల్లి సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ (ఏఐటీయూసీ) అధ్యక్షులు గుండేటి సమ్మయ్య ఆధ్వర్యంలో అసోసియేషన్ నాయకులు భూపాలపల్లి జనరల్ మేనేజర్ ను కలిసి 11వ వేజ్ బోర్డులో రిటైర్డ్ అయిన కార్మికులకు 11వ వేజ్ బోర్డ్ కొత్త బేసిక్ ప్రకారంగా పెన్షన్ రివైజ్ చేయాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. 11వ వేజ్బోర్డులో దిగిపోయిన కార్మికులందరూ వారు దిగిపోయిన డిపార్ట్మెంట్ లలో అప్లికేషన్ పెట్టుకోవాలని మూడు నెలల క్రితం సింగరేణి కంపెనీ నోటీస్ బోర్డు ద్వారా తెలియజేయాలని, దీన్ని అనుసరించి సుదూర ప్రాంతాల్లో నివసిస్తున్న దిగిపోయిన కార్మికులు వారి భార్యలతో సహా వచ్చి వారు దిగిపోయిన మైన్స్ లలో డిపార్ట్మెంట్లలో వారి యొక్క అప్లికేషన్స్ పెట్టుకోవడం జరిగిందన్నారు. అప్లికేషన్ పెట్టి మూడు నెల లు గడిచిపోయిన ఇంతవరకు పెన్షన్ రివైజ్ చేయలేదని అన్నారు. కొత్త బేసిక్ ప్రకారంగా వెంటనే పెన్షన్



పెంచి పెన్షన్ ఆర్డర్ కాపీలు కార్మికులకు అందజేయాలని ఆయన డిమాండ్ చేశారు. గడిచిపోయిన నెలల పెన్షన్ ఏరియర్స్ చేసి డబ్బులు చెల్లించాలని జిఎం దీనిపై స్పందించి చర్య తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలోఅసోసియేషన్‌నాయకులు గుండేటి సమ్మయ్య, అధ్యక్షులు గిట్ల రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి కొండపాక సాంబయ్య, కార్యదర్శి కొలిపాక నర్సింగరావు, గౌరవ సలహాదారుడునలువాలరాజయ్య,పోసిరెడ్డిపాల్గొన్నారు.

# పరిశుభ్రతతో వ్యాధుల నుండి రక్షణ

వైద్యాధికారి పూనెం రామారావు

ప్రజాపక్షం/మహాదేవపూర్: పరిశుభ్రతతో వ్యాధుల నుండి రక్షింపబడతారని అంబట్ పలి ప్రాథమిక వైద్యశాల వైద్యాధికారి పూనెం రామారావు అన్నారు.శుక్రవారం పలిమెల మండలంలోని పెద్దంపేట గ్రామంలో ఉచిత ఆరోగ్య,అవగాహన మైద్యశిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలో రోగులను పరిశీలించి ఉచితంగా మందులు పంపిణీ చేసారు.అనంతరం వర్షాకాలంలో వ్యాపించే వ్యాధుల పట్ల జగ్రత్త వహించాలని సూచించారు.కలుషిత నీరు త్రాగడంతో పాటు పరిసరాలు పరిశుభ్రంగా లేకపోవడం వల్ల దోమలు వ్యాప్తి చెంది వ్యాధుల బారిన పడతారని అన్నారు.దోమల వ్యాప్తిని అరికట్టడానిక పరిసరాల పరిశుభ్రతతో పాటు నీటిని నిల్వ ఉంచడంతో దోమలు వ్యాప్తి చెందుతాయని గ్రామంలో పరిశుభ్రమైన త్రాగునీటి ఏర్పాట్లు చేయాలని కార్యదర్శికి సూచించారు.అనంతరం డ్రై డే కార్యక్రమంలో భాగంగా గ్రామంలో దోమల మందు పిచికారి చేసారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది సత్యనారాయణ, ఏఎన్ఎంలు బ్యాలా, శ్రీలత, ఆశాలు సమ్మక్క, శ్రీలత, గ్రామ కార్యదర్శి సృజన్ తదితరులు పాల్గొన్నారు.

# అకారణంగా రైస్ మిల్ సీజ్ చేశారు

**నోముల పాండురంగం ఆవేదన**

ప్రజాపక్షం/నర్సాపూర్: తనకు ముందస్తుగా ఎటువంటి నోటీసు జారీ చేయకుండా ఆ కారణంగా సివిల్ సప్లై అధికారులు నా రైస్ మిల్ ను సీజ్ చేయడమే కాకుండా నన్ను జైలుకు పంపించారని నర్సాపూర్ మండల పరిధిలోని పెద్ద చింతకుంట గ్రామ సమీపంలోని శ్రీ మహాలక్ష్మి బిన్నీ రైస్ మిల్ యజమాని నోముల పాండురంగం అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మార్చి 12వ తేదీన నా రైస్ మిల్ ను సివిల్ సప్లై అధికారులు అకారణంగా సీజ్ చేశారని తెలియజేశారు. నా రైస్ మిల్ నుండి ఎలాంటి అనుమతి పత్రాలు (ట్రాక్ షీట్) లేకుండా తీసుకెళ్లిన 350 క్వింటాళ్ల బియ్యం లెక్క తేల్చాలని సివిల్ సప్లై అధికారులను ప్రశ్నించారు. సివిల్ సప్లై అధికారులు ఇటీవల నేను సీఎంఆర్ బియ్యాన్ని ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉంటే నాపై క్రిమినల్ కేసు పెట్టి జైలుకు పంపించాలన్నారని అన్నారు. నేను బెయిల్ తీసుకొని బయటకు వచ్చేసరికి నా రైస్ మిల్ నుండి అధికారులు ఎలాంటి అనుమతులు లేకుండా 350 క్వింటాళ్ల బియ్యాన్ని అక్రమంగా మెదక్ సమీపంలోని లక్ష్మి నగర్ సాయి వెంకటేశ్వర రైస్ మిల్ కు సివిల్ సప్లై అధికారులు తరలించారని ఆరోపించారు.



అక్రమంగా నా రైస్ మిల్ నుండి బియ్యం తరలించినట్లు ఆధారాలు ఉన్న ట్లు తెలిపారు. సీఎంఆర్ బియ్యం కోసం ఓవైపు ప్రభుత్వం కేసులు నమోదు చేసి జైలుకు పంపిస్తే సివిల్ సప్లై అధికారులు సీజ్ లో ఉన్న నా రైస్ మిల్ నుండి అక్రమంగా బియ్యం తరలించడం విచారంగా ఉందన్నారు. తను ప్రభుత్వానికి చెల్లించవలసిన సీఎంఆర్ బియ్యాన్ని తప్పనిసరిగా చెల్లిస్తానని ఆయన అన్నారు. సివిల్ సప్లై అధికారులు తన రైస్ మిల్ ను ఎందుకు సీజ్ చేశారో చెప్పాలని, తన రైస్ మిల్ నుంచి తీసుకువెళ్లిన బియ్యం లెక్క తీర్చాలని ఆయన డిమాండ్ చేశారు లేకుంటే సివిల్ సప్లై అధికారులకు కోర్టు ద్వారా లీగల్ నోటీస్ పంపిస్తానని హెచ్చరించారు.

# కెసిఆర్ సహకారంతో కొత్త మండలాన్ని అభివృద్ధి చేసుకున్నాం

సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ పురం నవనీత రవి ముదిరాజ్

ప్రజాపక్షం/మనోహరాబాద్: మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ సహకారంతో గడిచిన 5 సంవత్సరాల కాలంలో నూతనంగా ఏర్పడ్డ మనోహరాబాద్ మండలాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసుకున్నామని ఇందుకోసం నా తోటి ఎంపీటీసీలు అధికారులు సర్పంచులు పూర్తి స్థాయిలో సహకరించారని ఎంపీపీ పురం నవనీత రవి ముదిరాజ్ పేర్కొన్నారు. శుక్రవారం చివరి మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాజీ మంత్రి హరీష్ రావు,ఎఫ్డిసి చైర్మన్ వంటేరు ప్రతాప రెడ్డి, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిల కృషి వల్ల మాజీ సీఎం కేసీఆర్ అందించిన సహకారంతో అభివృద్ధితోపాటు మండలాన్ని మెదక్ జిల్లాలో ఉత్తమ మండలంగా తీర్చిదిద్దడానికి అధికారులు, ఇతర ప్రజాప్రతినిధులు అంతా సహకరించారని ఆమె గుర్తు చేశారు. కరోనా కష్టకాలంలో రెండు సంవత్సరాల పాటు అధికారులు, ప్రజాప్రతినిధులు అంతా ప్రజల మధ్యలో ఉండి ప్రజలకు మనోధర్యాన్ని అందిస్తూ కరోనా దరిచేరకుండా తగు జాగ్రత్తలు తీసుకుందామని ఆమె అన్నారు. మండల పరిషత్ నిధులతో గ్రామాలలో



ఎన్నో అభివృద్ధి పనులు చేసుకున్నామని తెలిపారు. ముఖ్యంగా సీఎం సహకారంవల్ల నూతనంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నిర్మించుకొని పూర్తిస్థాయిలో డాక్టర్లను నియమకం చేపట్టి ప్రజలందరికీ మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా అన్ని శాఖల అధికారులను ఆమె సన్మానించారు. అలాగే అధికారులు సైతం ఎంపీపీని పురం నవనీత రవి ముదిరాజ్ లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ విటల్ రెడ్డి, ఎంపీటీసీలు లతా వెంకటేష్ గౌడ్, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు కుటుంబానికి ఆర్థిక సహాయం



ప్రజాపక్షం/హన్మకొండ టౌన్ : నగరంలో ప్రజాపక్షం విలేఖరిగా పని చేసి ఇటీవల అనారోగ్యంతో అకాల మరణం పొందిన అకినెపల్లి శ్రీనివాస్ కుటుంబానికి గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్ రూ.25వేల ఆర్థిక సహాయం అందించింది.ఈ మేరకు ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు, ఐజేయు అనుబంధ టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు గడ్డం రాజిరెడ్డి రూ. 25వేల చెక్కును శ్రీనివాస్ భార్య రజిని, కూతుళ్లు సుప్రియ, విష్ణుప్రియలకు అందజేశారు.అలాగే జర్నలిస్టు శ్రీనివాస్ కుటుంబానికి ప్రజాపక్షం పాత్రికేయులు వ్యక్తిగతంగా సేకరించిన రూ.18వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం నుండి శ్రీనివాస్ కుటుంబాన్ని ఆదుకునేందుకు సహకరిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి తోట సుధాకర్,వరంగల్ ప్రెస్‌క్లబ్ ఉపాధ్యక్షులు గోకారపు శ్యామ్, పొడిశెట్టి విష్ణువర్ధన్, జర్నలిస్టులు సంపతి ప్రభాకర్, కనుకరాజు తదితరులు పాల్గొన్నారు.

## జయమ్మ మృతికి సంతాపం



ప్రజాపక్షం/రఘునాథపల్లి: మండలంలోని నిడిగొండ గ్రామానికి చెందిన తిప్పారపు జయమ్మ శుక్రవారం మృతిచెందగా ఆమె మరణవార్త తెలుసుకున్న స్టేషన్‌ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య, కాంగ్రెస్ పార్టీ స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గ ఇంచార్జి సింగపురం ఇందిర గ్రామంలో గల మృతురాలి స్వగృహానికి చేరుకుని ఆమె పార్థీవదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాడ సంతాపాన్ని వ్యక్తం చేశారు. తదనంతరం చర్చిలో ఆమె పార్థీవదేహాన్ని ఉంచిన కుటుంబ సభ్యులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. తర్వాత ఆమె అంత్యక్రియల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రాజయ్య జయమ్మ కుటుంబంతో తనకున్న సాన్నిహిత్యాన్ని గుర్తు చేసుకుంటూ కన్నీటి పర్యంతం అయ్యారు.

## కరెంట్ షాక్‌తో వివాహిత మృతి

ప్రజాపక్షం/జఫర్‌గడ్: మండలంలోని సురారం గ్రామానికి చెందిన కదుదురి సుప్రియ (25) ప్రమాదశాత్తు కరెంటు షాక్ గురై మృతిచెందడం జరిగిందని ఎస్ఐ రవి యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం సూరారం గ్రామానికి చెందిన కదుదూరి రాజు భార్య సుప్రియ మధ్యాహ్న ప్రాంతంలో కొత్త ఇంటిని నిర్మించుకుంటున్న క్రమంలో తన ఇంట్లో వాడే మోటార్ కరెంటు వైర్ చేతికి తగలగానే వెంటనే కింద పడిపోయిందన్నారు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే ఆమెను జఫర్‌గడ్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతిచెందిందని వైద్యులు తెలిపారన్నారు. మృతురాలికి ఒక బాబు, ఒక పాప ఉన్నారు. మృతురాలి బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసుకుని ధర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## రైతుబంధు విధివిధానాలపై సమావేశం

ప్రజాపక్షం/మహాదేవపూర్: మండలకేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో రైతుబందు విధివిధానాలపై వచ్చే నెల 2 వ తేదీన ప్రత్యేక సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు వ్యవసాయ సహకార సంఘం చైర్మెన్ సల్ల తిరుపతయ్య శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు.ఉదయం 11 గంటలకు జిల్లా సహకార అధికారి ఆధ్వర్యంలో సంఘం చైర్మెన్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రత్యేక సమావేశానికి మహాదేవపూర్,పలిమెల మండలాల రైతులు,సంఘం సభ్యులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

## లొంక ఐలయ్యకు పరామర్శ



**ప్రజాపక్షం/వర్ధన్నపేట:** వర్ధన్నపేట మండలం దమ్మన్నపేట గ్రామ సిపిఐ సీనియర్ నాయకులు లొంక ఐలయ్య ఈ మధ్యకాలంలో టీవీ ఎస్ షాంపూ స్కిడ్ అయి పడడం ద్వారా కాలుకు బలంగా దెబ్బ తాకి 12 కుట్లు పడం జరిగింది. శుక్రవారం వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామ సిపిఐ నాయకులు వర్ధన్నపేట మండల సహాయ కార్యదర్శి కడమంచి యాదగిరి సహయ కార్యదర్శి గొడిశాల బిక్షపతి, సిపిఐ నాయకులు బొడ్డుపల్లి సాయిలు, ఆనందం సోమయ్య, మల్లయ్య, ఎల్లయ్య, మహేందర్, తదితరు లొంక ఐలయ్య ను కలిసి పరామర్శించారు. సందర్భంగా వారి వెంట సిపిఐ కార్యకర్తలు ఉన్నారు.

## 60మంది దివ్యాంగులకు నిర్ధారణ పరీక్షలు



**ప్రజాపక్షం/వర్ధన్నపేట:** వర్ధన్నపేట సదరన్ క్యాంపు సక్సెస్ అయింది శుక్రవారం సదరం శిబిరానికి వరంగల్ జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన 60 మంది దివ్యాంగులకు నిర్ధారణ పరీక్షలు నిర్వహించినారు. అర్హులైన దివ్యాంగుల అందరికీ జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ కార్యాలయం నుండి సర్టిఫికెట్లను అందజేయనున్నట్లు డిఆర్‌డిఎ పెన్షన్ విభాగం అధికారులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా శిబిరంలో వైద్యాధికారులు డాక్టర్లు చెందు నాయక్, ఫిజియోథెరపిస్ట్ నరసింహారెడ్డి, వేణు, డాక్టర్ భరత్, హాస్పటల్ సూపరింటెండెంట్ డా॥ నరసింహస్వామి, డిఆర్‌డిఏ సదరం విభాగం అధికారులు తదితరులు ఉన్నారు.

## అతిథి అధ్యాపకుల నియామకానికి దరఖాస్తు

**ప్రజాపక్షం/మహాదేవపూర్:** మండలకేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిథి అధాపకుల నియామకానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపటల్ జన్నువిజయ్‌కుమార్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. 2024/25 విద్యా సంవత్సరానికి గాను కళాశాల విద్యా కమీషన్ తెలంగాణ వారి ఆదేశాల మేరకు రాజనీతి శాస్త్రం 1,కంప్యూటర్ సైన్స్ 1,ఎకనామిక్స్ 1 పోష్టు ఖాళీగా ఉన్నాయని తెలిపారు.ఆసక్తి గల అభ్యర్థులు సంబందిస సబ్జెక్టులలో పిజి 55శాతం మార్కులు కలిగి ఉండాలని ఎస్సీ,ఎస్టీ అభ్యర్థులు 50 శాతం మార్కులు కలిగి ఉండాలని తెలిపారు. నెట్‌సెట్,స్లేట్ పిహెచ్‌డీ పూర్తి చేసిన వారికి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. అనుభవం ఉన్నవారికి వేయిటేజ్ ఇవ్వబడునని,అర్హులైన వారు తమ దరఖాస్తులను జులై 2 వ తేదీలోగా కళాశాలలో సమర్పించాలని కోరారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఏవైనా సందేహాలు ఉంటే కార్యాలయంలో సంప్రదించి నివృత్తి చేసుకోగలరు.

# నిత్యం ప్రజలతో మమేకం కావాలి



**ప్రజాపక్షం/శివ్వంపేట :** పదవి ముగిసినా ప్రజాప్రతినిధులు ప్రజల కష్టసుఖాల్లో మమేకం కావాలని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం శివ్వంపేటలో ఎంపీపీ కల్లూరి హరికృష్ణ అధ్యక్షతన చివరి సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి హాజరై ప్రజాప్రతినిధులను ఉద్దేశించి మాట్లాడారు. శివ్వంపేట మండల అభివృద్ధికి ఎంపీపీ కల్లూరి హరికృష్ణ ఎంతో కృషి చేశారని అన్నారు. మండలంలో అన్నిశాఖల అధికారులను సమన్వయం చేసుకొని అభివృద్ధియే లక్ష్యంగా పనిచేశారని గుర్తుచేశారు. పదవిలో ఉన్నా లేకున్నా ప్రజలకు చేరువగా ఉన్నప్పుడే రాజకీయంగా ఆదరిస్తారని తెలియజేశారు. అంతకుముందు ఎంపీపీ కల్లూరి హరికృష్ణ మాట్లాడుతూ మండల అభివృద్ధి కార్యక్రమాలకు అన్ని రకాలుగా కృషి చేసిన అధికారులకు, ప్రజాప్రతినిధులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అంతకుముందు ఆయాశాఖల అధికారులు వారి పనితీరును సర్వసభ్యసమావేశంలో తెలిపారు. ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి ఎంపీపీతో పాటు జడ్పీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్‌తో పాటు ఎంపిటీసీలను శాలువాలతో సన్మానించి మెమొంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ కోఆప్షన్ మన్సూర్, జిల్లా గ్రందాలయ సంస్త మాజీ ఛైర్మన్ చంద్రాగౌడ్, తహశీల్దార్ శ్రీనివాస్‌చారీ, ఎంపీడీఓ నాగేశ్వర్‌గుప్తా, ఎంఈఓ బుచ్యానాయక్, కోఆప్షన్ లాయక్, ఎంపిటీసీలు ఆకుల ఇందిరశ్రీనివాస్, నర్సింహారెడ్డి, నువ్వుల దశరథ, గోవింద్‌నాయక్, లక్ష్మిలక్ష్మణ్, డాక్టర్ సాయిసౌమ్య, ఏఓ లావణ్య తదితరులు ఉన్నారు.

# లబ్ధిదారులకు ఇండ్లు అప్పగించండి

గజ్వేల్ మున్సిపల్ చైర్మన్ రాజమౌళిగుప్త



**ప్రజాపక్షం/గజ్వేల్:** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మహతి ఆడిటోరియంలో లాటరీ పద్ధతిన గుర్తించిన లబ్ధిదారులకు డబల్ బెడ్ రూమ్ గృహాలు అప్పగించాలని కోరుతూ శుక్రవారం మున్సిపల్ చైర్మన్ రాజమౌళి గుప్త ఆధ్వర్యంలో కౌన్సిలర్లు గజ్వేల్ ఆర్డీవో బన్సీలాల్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గజ్వేల్ పట్టణ శివారులో గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్ల అర్హులైన లబ్ధిదారులను నిష్పక్షపాతంగా లాటరీ పద్ధతిలో 1100 మంది పేదలను గుర్తించినట్లు తెలిపారు. అయితే వివిధ కారణాలతో అప్పట్లో లబ్ధిదారులకు కేటాయించిన ఇండ్లు అప్పగించకపోవడంతో ప్రతి రోజు మున్సిపల్ కార్యాలయం వద్ద గుర్తించిన లబ్ధిదారులతో ఇబ్బంది ఎదురవుతున్నట్లు స్పష్టం చేశారు. అంతేకాకుండా పట్టణంలో శాంతి భద్రతల సమస్య కూడా ఉత్పన్నమవుతున్నట్లు ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దీనిని దృష్టిలో పెట్టుకొని అధికారులు వెంటనే కేటాయించిన ఇండ్లను లబ్ధిదారులకు అప్పగించాలని కోరారు. వైస్ చైర్మన్ జకీయొద్దీన్, కౌన్సిలర్లు ఉప్పల మెట్టయ్య గుప్త, భాగ్యలక్ష్మి దుర్గాప్రసాద్, అత్తెల్లి శ్రీనివాస్ గుప్త, అల్వాల బాలేష్, రజిత గౌడ్, బాలమణి శ్రీనివాస్ రెడ్డి, రహీం, బొగ్గుల చందు, వరలక్ష్మి కనకయ్య, గంగిశెట్టి చందన రవి, కోఆప్షన్ సభ్యులు ఉమర్ తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



సూపర్ డెంట్ బీ నరసింహ స్వామి

**ప్రజాపక్షం/వర్ధన్నపేట:** సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వర్ధన్నపేట ప్రభుత్వ ఆసుపత్రి సూపర్ డెంట్ బీ నరసింహ స్వామి అన్నారు. శుక్రవారం మండలంలోని ప్రభుత్వ ఆసుపత్రికి వస్తున్నా వారి తో ప్రజా ఆరోగ్య రక్షణ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి లోని పలు వార్డుల్లో వైద్య సిబ్బందితో కలిసి పర్యటించారు. ప్రస్తుత సీజన్‌లో డెంగీ, మలేరియా తదితర వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలనారు. ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోని ఎప్పటి కప్పుడు చేతులను సబ్బుతో శుభ్రం చేసుకోవల్లని సూచించారు. వ్యాధులు సోకినట్లయితే వెంటనే దవఖానలకు వచ్చి పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఆసుపత్రి కి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించడానికి వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉంటున్నారని తెలిపారు . ప్రభుత్వ ఆసుపత్రి పరిధిలోని గ్రామాల్లో ఏఎన్ఎంలు, ఆశవర్కర్లు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. ప్రసవాలు ప్రభుత్వ దవాఖాన లోనే జరిగేలా చర్యలు తీసుకుంటున్నారన్నారు. కార్యక్రమంలో డాక్టర్ తిరుపతి రెడ్డి, రాజేష్, సారంగపాని, డాక్టర్ విజయ్ కుమార్, మానస రెడ్డ్, రాజ్ కుమార్, డాక్టర్ రాజు, డాక్టర్ భారత్ స్టాప్ నర్సులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## టీచర్ పోస్టులకు దరఖాస్తు

**ప్రజాపక్షం/సిద్దిపేటఅర్బన్:** సిద్దిపేట జిల్లాలోని సాంఘీక సంక్షేమగురుకుల పాఠశాల, కళాశాలల్లో భోధించేందుకు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని గురుకుల పాఠశాలల ప్రాంతీయ సమన్వయకర్త కె నిర్మల తెలిపారు. శుక్రవారం వారు మాట్లాడుతూ జిల్లాలోని పాఠశాల,కళాశాలల్లో తెలుగు, హిందీ, ఆంగ్లం, గణితం, భౌతిక, రసాయన, జంతు, వృక్ష, సాంఘీక, వ్యాపార, అర్థ, పౌర శాస్త్రాలు, పిఇటి, లైబ్రేరియన్, నర్స్‌లకు అభ్యర్థులు సంబంధిత సబ్జెక్టలలో పిజి, బిఇడి, బిపిడి, బిఎల్ఐసి, జిఎన్ఎం అర్హతలు కలిగి ఉండాలన్నారు. సంబంధిత సబ్జెక్టుల్లో అర్హులైన అభ్యర్థులు జులై 2న మిట్టపల్లి గురుకుల పాఠశాలలో ఉదయం 9 గంటల నుండి పేరు నమోదు చేసుకోవాలని, 10 గంటల నుండి నిర్వహించే డెమోకు హాజరు కావాలని తెలిపారు. ప్రతిభ ఆధారంగా అభ్యర్థుల ఎంపిక ఉంటుందని తెలిపారు.

## బదిలీ, పదోన్నతులు సహజం

**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్:** ప్రతి ఉద్యోగికి విధి నిర్వహణలో బదిలీ,పదోన్నతులు సహజమైనవని ప్రధానోపాధ్యాయురాలు మోర జయప్రద అన్నారు. శుక్రవారం సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండలం జంగపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించిన సోమగారి నాగిరెడ్డి బదిలీ,అలాగే పదోన్నతిపై వెళ్లిన కొండం శ్రీకాంత్‌రెడ్డి,నిమ్మ సాయిలును గ్రామ ప్రజలు,తోటి ఉపాధ్యాయులు,విద్యార్థులు ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో బి ప్రతాప్‌రెడ్డి,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ మంత్రి లక్ష్మి,ఉపాధ్యాయులు సిద్ది వెంకటేశం,భాస్కర్,పేల రవి,బత్తుల చంద్రం,పెద్ది కుమార్,నాగరాజు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు పరామర్శ



**ప్రజాపక్షం/రాయపర్తి:** మండలంలోనీ కాట్రపల్లి గ్రామానికి చెందిన టిఆర్ఎస్ నాయకులు, మాజీ మండల కో ఆప్షన్ మెంబర్ ఎండి ఎర్ర యాకుబ్, కొండూరు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తాళ్లపెల్లి శ్రీనివాస్ రావు కూతురు ఇటీవల అనారోగ్యం మరణించగా వారి కుటుంబ సభ్యులను శుక్రవాంర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునావథ్ నర్సింహా నాయక్, ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల నాయకులు ఎలమంచి శ్రీనివాస్ రెడ్డి, ఆశ్రాఫ్ పాషా, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.
28ఖిలా వరంగల్02పిఃఫొటో ఉంది

## సిఎం సలహాదారుతో భేటీ



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ముఖ్య సలహాదారులు వేం నరేందర్‌రెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో ఎంహెచ్‌పిఎస్ వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ , తెలంగాణ రాష్ట్ర చిరంజీవి యువత కార్యదర్శి, అమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు బొక్క నిరంజన్, వరంగల్ జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొక్క భాస్కరరావు, సాయిధరమ్ తేజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రవీందర్‌లు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు.

# అనంత సంస్కరణల పితామహుడు పివి



**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** మాజీ ప్రధానమంత్రి పీవీ నర్సింహారావు 103వ జయంతి సందర్భంగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నాయకుడు కేఆర్ సురేష్‌రెడ్డి, డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర, విప్ దీవికొండ దామోదర్‌రావులు ఢిల్లీలో శుక్రవారం పీవీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పీవీ దేశానికి చేసిన సేవల్ని గుర్తు చేసుకున్నారు.

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** మాజీ ప్రధానమంత్రి పివి నరసింహారావు 14వ జయంతి సందర్భంగా భారత రాష్ట్ర సమితి పార్లమెంటరీ పార్టీ లీడర్ కెఆర్ సురేష్‌రెడ్డి, డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర, విప్ దీవకొండ దామోర్‌రావులు ఢిల్లీలో శుక్రవారం పివి చిత్రపటానికి పూలు చల్లి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పివి దేశానికి చేసిన సేవల్ని గుర్తు చేసుకున్నారు.



**ప్రజాపక్షం/కొహెడ:** సిద్దిపేట జిల్లా కొహెడ మండలంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మంద ధర్మయ్య ఆధ్వర్యంలో పీవీ నరసింహారావు 103వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా భారత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు విప్లవాత్మక సంస్కరణలు, సాహసోపేత నిర్ణయాలతో భారతదేశం బలమైన ఆర్థిక శక్తిగా ఎదిగేందుకు పునాదులు వేశారన్నారు.దేశ ఆర్థిక పరిస్థితికి తన ఆర్థిక సంస్కరణలతో జీవం పోసిన తెలంగాణ బిడ్డ పీవీ నరసింహారావు అన్నారు.అనంతరం పీవీ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/రాయపర్తి:** మండల కేంద్రంలోని కాంగ్రెస్



పార్టీ కార్యాలయంలో భారత దేశ మాజీ ప్రధాన మంత్రి పీవీ నరసింహారావు 103 వ జయంతి వేడుకలను శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జారోత్ హ్యామ్యా నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి, పాలకుర్తి సోమేశ్వర ఆలయ చైర్మన్ కృష్ణమాచార్యులు ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. మండల పార్టీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి మాట్లాడుతూ, దేశం గర్వించదగ్గ నాయకుడు,దక్షిణాది నుండి ప్రధానిగా సేవలందించిన ఏకైక తెలుగువాడు పీవీ నరసింహారావు అని అన్నారు. సోమనాద ఆలయ ధర్మకర్త సీనియర్ నాయకులు పెండ్లి మహేందర్ రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు చిర్రా మల్లయ్య, రేంటాల గోవర్ధన్ రెడ్డి, గూగులోత్ యాకూబ్,ఎండి గౌస్ ఖాన్, చిర్ర శ్రీధర్, లేతకుల మాధవ రెడ్డి ,రావుల వెంకట్ రెడ్డి,వశపాక రవి కుమార్, యూత్ అధ్యక్షులు పీరని ప్రవీణ్, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ బండి రాజేంద్ర ప్రసాద్, ఉబ్బని నవీన్,బొమ్మెర చంద్ర మౌళి, నాగరాజు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/నెక్కొండ:** తెలంగాణ ప్రాంతం ఓరుగల్లు జిల్లా నర్సంపేట వద్ద లక్నెపల్లిలో జన్మించిన పివి నరసింహారావు ఉన్నత కుటుంబంలో పుట్టిన అభ్యుదయ భావాలు, కమ్యూనిస్తు సిద్దాంతాలు గల వ్యక్తి ఈ రోజు కమ్యూనిస్టులు చెప్పుకుంటున్న డైలాగ్ దున్నేవాడికే భూమి అని నినదించిన మొట్టమొదటి వ్యక్తి పివి నరసింహారావు అని, 1972లో తెలంగాణ నాలుగవ ముఖ్యమంత్రిగా పనిచేసిన మహోన్నతమైన వ్యక్తి పివి నరసింహారావు అని టిపిసిసి సభ్యుడు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి అన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్, పట్ట పార్టీ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్, మార్కెట్ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి, రామలింగేశ్వర ఆలయ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు అడ్వకేట్ బండి శివకుమార్, ఓబిసి జిల్లా నాయకుడు రాచకొండ రఘు, తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/ నర్సంపేట :** కాంగ్రెస్ ప్రభుత్వం మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ పివి నర్సింహారావు సేవలను గుర్తించలేదని నర్సంపేట మాజీ ఎంఎల్‌ఏ పెద్ది సుదర్శన్‌రెడ్డి విమర్శించారు. నర్సంపేట మండలంలోని లక్నెపల్లి గ్రామంలో పివి స్మారక మందిరంలో మాజీ ప్రధాని పివి నర్సింహారావు విగ్రహానికి పూలమాల వేసి పెద్దిసుదర్శన్‌రెడ్డి నివాళులర్పించారు.



అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పివి నర్సింహారావు 103వ జయంతి సందర్భంగా ఇక్కడికి వచ్చి వారిని స్మరించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఓడిసిఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామి, ఎంపీపీ మోతె కళావతి, జడ్పిటిసి కోమాండ్ల జయమ్మ, మండలపార్టీ అధ్యక్షుడు నామాల సత్యనారా



యణ, మాజీ సర్పంచ్‌లు, నర్సంపేట ఏఎంసి మాజీ చైర్మన్,కౌన్సిలర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** తొలి తెలుగు ప్రధాని, గొప్ప ఆర్థిక సంస్కరణవేత్త, తెలంగాణ ముద్దుబిడ్డ పీవీ నరసింహారావు 103వ జయంతి వేడుకలను స్థానిక జిల్లా కాంగ్రెస్ పార్టి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పీసీసీ సభ్యులు చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి పీవీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. పట్టణ అధ్యక్షులు చెంచారపు బుచ్చిరెడ్డి, మండల అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి, మహిళా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు బడికె ందిర, జనగామ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వంగాల కళ్యాణి, పట్టణ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు, 17వ వార్డు కౌన్సిలర్ జక్కుల అనిత, కౌన్సిలర్లు గాదెపాక రామచంద్రం, బొట్ల శ్రీనివాస్, సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి శ్రీనివాస్‌రెడ్డి, పీఏసీఎస్ డైరక్టర్ వంగాళ మల్లారెడ్డి, బడికె కిష్టస్వామి, జక్కుల వేణుమాధవ్, తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** భారత మాజీ ప్రధాన మంత్రి పివి నర్సింహ్మారావు 103వ జయంతి సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు ఆయనకు ఘనంగా నివాళ్లు అర్పించాయి. తెలంగాణ ముద్దుబిడ్డ పివి నర్సింహ్మారావు అంటు నినదించారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. పివి నర్సింహ్మారావు బహుబాష కోవిదుడని, తెలంగాణ హౌనత్యాన్ని చాటిచెప్పిన ఘనుడన్నారు. తెలంగాణ బిడ్డకు ప్రధానమంత్రి పదవి దక్కడం ఎంతో అభినందించదగిందని, ఆయన ఆశాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని టిపిసిసి సభ్యులు చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు చెంచారపు బుచ్చిరెడ్డి, జనగామ మండల పార్టీ అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బడికె ఇందిరా కిష్టస్వామి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వంగాల కళ్యాణి, పట్టణ మహిళా అధ్యక్షురాలు జక్కుల అనిత, కౌన్సిలర్లు గాదెపాక రాంచందర్, బొట్ల శ్రీనివాస్, సేవాదల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి శ్రీనివాస్‌రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ వంగాల మల్లారెడ్డి, బడికె కిష్టస్వామి, జాఫర్ షరీఫ్, మేకల సమ్మయ్య, నర్మెట మండల పార్టీ అధ్యక్షులు రాజబోయిన లక్ష్మి నారాయణ, మాజీ ఎంపిపి ధర్మ గోవర్ధన్‌రెడ్డి, మాసపేట రవీందర్‌రెడ్డి, తుపాకులు రాములు, గొలుసుల దుర్గేష్, బృంగి భాస్కర్, కోటానాయక్, పాముకుంట్ల మధు ఇస్మాయిల్, ఎదునూరి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/మహాదేవపూర్;**మాజీ ప్రధాని పీవీ నర్సింహారావు దేశం గర్వించదగ్గ వ్యక్తి అని కళాశా ప్రిన్సిపల్ జన్ను విజయ్ కుమార్ అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మాజీ ప్రధాని పీవీ నర్సింహారావు 103 వ జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దక్షిణాది నుంచి దేశ ప్రధానిగా ఎదిగిన గొప్ప దార్శనికుడు అన్నారు. అధ్యాపకులు వేముల రమేష్,పి రాజు,ఇ మాధవి,ఎస్ రవిందర్, రమేష్, రాజెందర్,టి రజిత,వంగపల్లి పరుశురాములు, మున్నయ్య, శివ, ఇమ్రాన్‌పాల్గొన్నారు.

## సిరీస్ పేరుతో వేలల్లో పైసా వసూల్



**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి:** ములుగు జిల్లా కేంద్రంలో బిట్స్ ప్రయివేట్ స్కూల్‌లో లక్షలు సంపాదించాలంటే నర్సరీ నుండి 5వ తరగతి వరకు వారికి ఇష్టం వచ్చిన టెస్ట్ బుక్కుల సిరీస్ ఏర్పాటుచేసి లక్షల్లో డబ్బులు వసూలు చేస్తున్నట్లు సమాచారం. దీనిపై సంబంధిత అధికారుల పర్యవేక్షణ లేక అధికారుల తను సైగ తోటి సిరీస్ పేరుతో దోపిడా అధికారులకు కూడా వాటర్ పోతుందానని విద్యార్థుల తల్లిదండ్రులు టెస్టు బుక్‌లో సిరీస్ పెట్టిన తప్పనిసరి డబ్బులు ఇవ్వడం జరుగుతుందని అంటున్నారు. కానీ అధికారుల పేరుతో విద్యను కూడా వ్యాపారం చేస్తూ బిట్స్ స్కూల్ యజమానులు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం బిఆర్ఎస్ ప్రభుత్వ పది సంవత్సరాల కాలంలో ప్రయివేట్ స్కూళ్ల దోపిడి ఎక్కువ అయిందని ప్రయివేట్ స్కూల్ పెట్టిన వారు విద్యను వ్యాపారం చేస్తూ ఇష్టం వచ్చినట్లు ఫీజుల టెస్ట్ బుక్‌ల మూత విద్యార్థుల తల్లిదండ్రులకు వేసింద్రని అందరికి తెలిసిన విషయమే కానీ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఆరు నుండి ఏడు నెలల వరకు కాంగ్రెస్ పరిపాలనలో కూడా విద్యను వ్యాపారం చేస్తున్నారని పలువురు అనుకుంటున్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రయివేట్ పాఠశాలలో నర్సరీ నుండి ఐదవ తరగతి వరకు టెస్ట్ బుక్‌లను సిరీస్ పేరుతో అమ్ముతున్నారు. కానీ ఆ సిరీస్‌ను తొలగించి ప్రభుత్వం ఏర్పాటుచేసే టెస్ట్ బుక్‌లోనే వాడి విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలని విద్యార్థుల తల్లిదండ్రులు అంటున్నారు. ఇష్టం వచ్చినట్లు సిరీష్ పేరుతో టెస్టుబుక్‌లను అమ్ముతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అలాగే బిట్స్ స్కూల్ యజమాని స్వంతంగా పర్మిషన్ లేకుండా బుక్ స్టాల్ ఏర్పాటు చేసినట్లు సమాచారం. దానిని కూడా సంబంధిత అదుపులోకి తీసుకొని విద్యార్థులకు తగిన న్యాయం చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## ప్రైవేట్ పాఠశాలలపై ప్రత్యేక దృష్టి సారించాలి

**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి:** జిల్లా ప్రయివేట్ పాఠశాలలపైన ప్రత్యేక దృష్టి సారించాలని ఎన్‌హెచ్ఆర్‌సి ఆధ్వర్యంలో డిఈఓ, అగ్నిమాపక శాఖకు ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి శనిగరపు ప్రవీణ్, రాష్ట్ర నాయకులు ఎలకంటి రాజు, చల్లూరి మహేందర్, పోలోజు రామ్మూర్తి, మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా ఉపాధ్యక్షుగు గుడూరు ప్రవీణ్‌కుమార్‌లు కలిసి వినతిపత్రం సమర్పించారు. అనంతరం ప్రవీణ్ మాట్లాడుతూ జాతీయ మానవ హక్కుల కమిటీ చైర్మన్ డాక్టర్ మహమ్మద్ యాసిన్, రాష్ట్ర అధ్యక్షుడు బద్దిపడగా శ్రీనివాస్‌రెడ్డిల ఆదేశాల మేరకు, రాష్ట్రంలోని అన్ని జిల్లాలతో పాటు ములుగు జిల్లాలోని అన్ని ప్రయివేట్



పాఠశాలలో నాణ్యమైన విద్య, విధి విధానాలకు అనుగుణంగా పాఠశాలలు పనిచేసేలా చూడాలని, ప్రయివేట్ పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన విద్య, ప్రభుత్వం నుండి అనుమతి పొందిన విధంగా అన్ని సౌకర్యాలు విద్యార్థులకు కల్పించేలా చూసి, అధిక ఫీజు వసూళ్లను నియంత్రించి విద్యా హక్కు చట్టంకు లోబడి ప్రయివేట్ పాఠశాలలు పనిచేసేలా చూడగలరని లేఖలో పేర్కొన్నామన్నారు. అందులో ప్రధానమైన సమస్యలు విద్యార్థులకు సరిపోని మౌళిక సదుపాయాలు, సౌకర్యాలు, అర్హత లేని, శిక్షణ లేని ఉపాధ్యాయులు, ఇష్టానుసారంగా అధిక ఫీజులు, అన్యాయమైన పద్ధతులు, పాఠశాలల్లో జవాబుదారీతనం, తగినంత ఆటస్థలాలు లేకపోవడం, ఉచిత విద్యా హక్కు చట్టం 2009ని తుంగలో తొక్కడం వంటివి అన్నారు. చట్టానికి వ్యతిరేకంగా సరైన సౌకర్యాలు లేని ప్రయివేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని కోరారు. అందులో భాగంగా జిల్లా సభ్యులు రాజ్ మహమ్మద్, రాజు, శ్రీకాంత్, రాకేష్ పాల్గొన్నారు.

## ఉద్యోగికి పదవీ విరమణ సహజం

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ అనేది సహజమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా విద్యాశాఖ అధికారి రామ్ కుమార్ పదవీ విరమణ అభినందన సన్మాన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎస్ఆర్ మాట్లాడుతూ, గత 43 సంవత్సరాలుగా డిఇఓ రామ్ కుమార్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా డీఈవోగా పనిచేసి పదవి విరమణ పొందడం జరిగిందని వారి ప్రత్యేక పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపారు. క్లర్కు ఉద్యోగం నుండి డిఈఓ స్థాయి వరకు అంచలంచలుగా ఎదిగాడని ఆయన స్ఫూర్తిని ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలని కోరారు. డీఈవోగా పదవి విరమణ పొందిన అనంతరం తన వంతుగా ప్రతి వ్యక్తి సమాజానికి సమయం కల్పించి సేవ చేసే విధంగా కృషి చేయాలని అన్నారు. రామ్ కుమార్ కూడా సమాజసేవలో ముందుండాలని అన్నారు. రిటర్మెంట్ పొందిన రామ్ కుమార్ జిల్లా అభివృద్ధికి సహకారాలు అందించాలని కోరారు. జిల్లా అభివృద్ధిలో అధికారులు సమన్వయంతో పని చేస్తేనే ఫలితాలు వస్తాయని అన్నారు. సహాయ సహకారాలు ఎల్లవేళలా అందిస్తానని అన్నారు.

## కార్యకర్తలందరినీ కాపాడుకుంటా



**ప్రజాపక్షం/పాలకుర్తి:** నియోజకవర్గంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలందరినీ కంటికి రెప్పలా కాపాడుకుంటానని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ నూతన కార్యాలయాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తల బలం, ప్రజల మద్దతుతో అజేయమైన రాజకీయ శక్తిగా బీఆర్ఎస్ పార్టీ ఎదిగినట్లు తెలిపారు. కార్యకర్తలకు ఎలాంటి ఆపద వచ్చినా అండగా నేనుంటానని, గ్రామాలలో కార్యకర్తలు కలిసి పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, మండలాల అధ్యక్షులు పసునూరి నవీన్, రామోజీ, దయాకర్, సుందర్ రామిరెడ్డి, ఎంపీటీసీలు మాటూరి యాకయ్య, కళింగరావు, జెడ్పీ కో ఆప్షన్ మెంబర్ ఎండీ మదార్, మండల కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, నాయకులు పాము శ్రీనివాస్, గణేష్, వెంకటయ్య, వేణు, తదితరులు పాల్గొన్నారు.

## పివి నరసింహారావు జయంతి

**ప్రజాపక్షం/పాలకుర్తి:** బహుబాషా కోవిదుడు, భారత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు జయంతి వేడుకలను మండల కేంద్రంలోని కాంగ్రెస్‌శస్విని రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సి రాజేందర్ రెడ్డిల ఆదేశానుసారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి మాట్లాడుతూ భారత రత్న అవార్డు గ్రహీత, బహుబాషా కోవిదుడు, ఏపీ సీఎంగా, పీఎంగా పీవీ నరసింహారావు దేశానికి ఆర్థిక సంస్కరణలు, భూ సంస్కరణలు తెచ్చి దేశాన్ని అభివృద్ధిపథంలో నడిపాడన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బైరు భార్గవ్, బైకాని ఐలేష్, కమ్మగాని నాగయ్య, పన్నీరు వెంకన్న, పోగు శ్రీనివాస్, దండయ్య, బత్తిని అశోక్, సోమ శ్రీకాంత్, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగికి విరమణ తప్పదు

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ తప్పదని జనగామ మాజీ డీఐఈవో బైరి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జూనియర్ కళాశాల ప్రిన్సిపల్, జనగామ జిల్లా ఇంచార్జి డీఐఈవో కె ఆంజనేయులు రాజు పదవి విరమణ సభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగాహాజరైన మాజీ డీఐఈవో శ్రీనివాస్ మాట్లాడుతూ ఆంజనేయులు రాజు విద్యార్థులను తీర్చిదిద్దడంలో ముఖ్యపాత్రను పోషించాడన్నారు. విద్యార్థులకు ఆంజనేయులు రాజు లేనిలోటు తీర్చలేనిదన్నారు. అనంతరం వరంగల్ డీఐఈఓ కాకా మాధవరావు మాట్లాడుతూ ఆంజనేయులు రాజు దగ్గర విద్యాబుద్ధులు నేర్చుకున్న ఎంతోమంది ఇపుడు ఉన్నత స్థానాలలో ఉన్నారన్నారు.

# వరి విత్తనాలు మొలకెత్తలేదు

**ప్రజాపక్షం/వర్ధన్నపేట :** వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో అన్నదాతలు జ్ఞానాంబిక ఫర్టిలైజర్ ముందు శుక్రవారం ఆందోళన కుదిగారు. నకిలీ వరి విత్తనాలు అమ్మడం వల్ల మొలకెత్తలేదని షాపు యజమానితో వాగ్వాదానికి దిగారు. వివరలోకి వెళ్తే రాయపర్తి మండలం తిరుమలాయపల్లి గ్రామానికి చెందిన మహేష్, నాగరాజు అనే రైతులు గత 24వ తేదీన వర్ధన్నపేటలోని జ్ఞానాంబిక ఎరువుల దుకాణంలో 1638, 1771 రకాల వరి విత్తనాలు కొనుగోలు చేశారు. కొనుగోలు చేసి ఐదు రోజులు గడుస్తున్న సరిగా మొలకెత్తలేదని వర్ధన్నపేట మండలంలోని జ్ఞానాంబిక ఫర్టిలైజర్ షాపు యజమానితో వాగ్వాదానికి దిగారు. తమ అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని షాపు యజమాని నకిలీ విత్తనాలను తమకు అంటగట్టి మోసం చేశారని రైతులు వాపోయారు. తమతో పాటు గ్రామంలోని 50 మంది రైతులకు నకిలీ వరి విత్తనాలు అందజేశారని వాపోయారు. నకిలీ విత్తనాలు ఎందుకు విక్రయిస్తున్నారని రైతులు షాపు యజమాలను ప్రశ్నించగా మీకు మే అమ్మలేదు అమ్మితే రిసిప్ట్ తీసుకురావాలి. అన్ని చూసుకొని కొనుగోలు చెయ్యాలని లంటూ దాటావేసే దొరనితో మాట్లాడుతున్నారని తెలిపారు. ఇక్రమంలో మండల వ్యవసాయ అధికారి చరవాణిద్వారా రైతులు విషయాన్ని తెలిపితే రేపు వచ్చి షాపుని తనిఖీ చేస్తా మని బదిలీచ్చినట్లు రైతులు తెలుపుతున్నారు. ఇంత జరుగుతున్న వ్యవసాయ అధికారులు ఏం చేస్తున్నట్లు రైతులకు అందుబాటులో ఉండి ఎలాంటి పంటలు వేసుకోవాలన్నారు.

# సేంద్రీయ వ్యవసాయంపై అవగాహన

**ప్రజాపక్షం/వెంకటాపుర (నూగూరు):** వెంకటాపురం మండల కేంద్రంలో వెంకటాపురం పంచాయతీ పరిధిలో గల నాయకులగూడెం గ్రామంలో సేంద్రీయ వ్యవసాయం, కిచెన్ గార్డెన్స్‌పై అవగాహన సదస్సు కాఫెడ్ స్వచ్చంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఈఓ శ్యామ్ సుందర్ పాల్గొన్నారు. శ్యామ్ సుందర్ మాట్లాడుతూ సేంద్రియ వ్యవసాయంలో పంటల పెంపకానికి ఖరీదైన ఎరువులు, పురుగుల మందులు వాడాల్సిన అవసరం లేదని, అదనపు ఖర్చు ఉండదని, రసాయన, ఎరువులు వినియోగించే ఉత్పత్తులతో పోలీస్తే సేంద్రీయ ఉత్పత్తులు మరింత పోషకమైనవి ఆరోగ్యానికి ఆరోగ్యానికి మంచివి, ఇంటిలో కొంచం ఖాళీ స్థలంలో కూరగాయల మొక్కలు పెంచడం వలన స్వంతంగా పరిశుభ్రమైన వాతావరణంలో పండించడమే కాకుండా ఎంతో సమయం, డబ్బు ఆదా అవుతుందని, అన్నిటికి మించి ఆరోగ్యం ఆత్మ సంతృప్తి కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి వెంకటాపురం మండల కోఆర్డినేటర్ జి హనుమంత్, యానిమేటర్స్ ఇందిరా, ఉషారాణి, పద్మ, ప్రశాంత్, నరేష్, గ్రామస్తులు 70 మంది పాల్గొన్నారు.

# బౌన్‌ఫీల్డ్ రోడుగా మార్చేద్దాం

**ప్రజాపక్షం/ వరంగల్ ప్రతినిధి :** మహారాష్ట్ర లోని నాగపూర్ నుండి ఆంధ్రప్రదేశ్‌లోని అమరావతి వరకు మోదీ ప్రభుత్వం నిర్మించతలపెట్టిన గ్రీన్‌ఫీల్డ్ హైవే రోడ్డు వల్ల వేలాది రైతు కుటుంబాలు ఆగమవుతున్నాయని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ వరంగల్ ఉమ్మడి జిల్లా కమిటి సభ్యులు రాచర్ల బాలరాజు అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా పచ్చని పంట పొలాల్లో రోడ్డు నిర్మాణం కోసం ఉమ్మడి వరంగల్ జిల్లాలో కేంద్ర, రాష్ట్రాల ప్రభుత్వ అధికారుల స్వేలు చేస్తూ బలవంతపు భూసేకరణకు పాల్పడుతున్నారని ఆయన విమర్శించారు. తమ భూములు రోడ్డు నిర్మాణానికి ఇచ్చేది లేదని, రైతులు ఖరాఖండిగా చెప్పినప్పటికి పోలీస్ ప్రయోగంతో సర్వేలు చేసి హద్దులు పాతుతున్నారు. రైతులకు వ్యవసాయమే వృత్తిగా ఉన్న పంట పొలాలను కేంద్ర ప్రభుత్వం, ఈదేశ దోపిడిదారులైన కార్పొరేట్ల పేరుతో ఊరేగుతున్న అంబాని, అదానీల ప్రయోజనాల కోసం బలి చేస్తున్నది పంట పొలాలు తమకు దక్కే పరిస్థితి లేదని తమ పిల్లల భవిష్యత్తు అంధకారం అవుతుందని తట్టకోలేక రైతులు బలవంతపు మరణానికి పాల్పడుతున్నారు. రైతుల భూమిని లాక్కొని కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నష్టపరిహారితో వారి కుటుంబాలను బ్రతికే పరిస్థితి లేదన్నారు. గతంలో అధికారంలో కొనసాగిన టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు రైతులకు నష్టపరిహారం గురించి మాట్లాడారు తప్పా వారి భూములను కాపాడడానికి ముందుకు రాలేదు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వరంగల్‌కు వస్తున్న సందర్భంగా తమ ప్రభుత్వం గ్రీన్ ఫీల్డ్ రోడ్డు నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ అదే స్థానంలో బ్రౌన్ ఫీల్డ్ నిర్మాణానికి అనుకూలంగా తీర్మాణం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

# నాణ్యత విద్య అందించేందుకు కృషి




**ప్రజాపక్షం/ కమలాపూర్:** కమలాపూర్ మహాత్మ జ్యోతిభాపూలే రెసిడెన్షియల్ బాలుర స్కూల్స్ ప్రిన్సిపాల్ గా డాక్టర్ టి. రవీందర్ బాధ్యతలు చేపట్టారు. గతంలో ఆయన కమలాపూర్ లో ప్రిన్సిపాల్ గా పనిచేసిన బదిలీపై సైదాపూర్ వెళ్ళారు. ప్రస్తుతం గ్రేడ్ 1 ఆఫీసర్ గా మరల ప్రమోషన్ గా బాధ్యతలు చేపట్టిన రవీందర్ ని స్థానిక కమలాపూర్ మండల నాయకులు కలిసి పుష్పగుచ్ఛం, పూల మొక్క ఇచ్చి శాలువాతో సత్కరించి అంబేద్కర్ చిత్రపటం అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పుల్ల శ్రీనివాస్, కానిస్టేబుల్ పుల్ల శంకర్, పిహెచ్‌డి స్కాలర్ పుల్ల కుమారస్వామి, రైల్వే ఎంప్లాయ్ శనిగరపు సాంబయ్య, పుల్ల శ్రీకాంత్, రాజులు పాల్గొన్నారు. ప్రిన్సిపాల్ రవీందర్ మాట్లాడుతూ.... మరల కమలాపూర్ కు ప్రమోషన్ పై రావడం తనకు సంతోషంగా ఉందని, కమలాపూర్ ఎంజెపి స్కూల్స్ లో నాణ్యత విద్య అందించడానికి తన వంతుగా కృషి చేస్తానని, పిల్లల బంగారు భవిష్యత్తుకై అన్ని వసతులు ఉండేలా చర్యలు తీసుకోని మంచి వాతావరణం నెలకొల్పుతానని హామీ ఇచ్చారు. అందరూ సహకరించాలన్నారు.

## విద్యుత్ షాక్‌తో దుక్కిటెద్దు మృతి

**ప్రజాపక్షం/వెంకటాపూర్:** మండలంలోని అడవి రంగాపూర్ గ్రామానికి చెందిన రైతు దామెర శేషమ్మ దుక్కిటెద్దు విద్యుత్ షాక్‌తో గురువారం రాత్రి మృతి చెందింది. వివరాల్లోకి వెళితే గురువారం మేరకు వెళ్ళిన ఎద్దు రాకపోవడంతో శేషమ్మ తన కుమారుడు ఎద్దు కొరకు తిరగడంతో విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందినట్లు తెలిపారు. మృతి చెందిన ఎద్దు విలువ రూ.60వేలు ఉంటుందని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న విద్యుత్ శాఖ అధికారులు, వెటర్నరీ అధికారులు వెళ్ళి పంచనామా చేసినట్లు తెలిపారు.

## రవియాదవ్ కుటుంబాలకు పరామర్శ

**ప్రజాపక్షం/ఆత్మకూరు :** మండలంలోని అక్కంపేట గ్రామనికి చెందిన బీఆర్ఎస్ నాయకులు బొల్లెబోయిన రవి యాదవ్ తల్లి కేతమ్మ కొద్ది రోజు క్రితం మృతి చెందడంతో పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి శుక్రవారం వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం వారి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. చల్లా వెంట మండల పార్టీ అధ్యక్షులు సంజీవ రెడ్డి, నాయకులు కాంతాల కేశవరెడ్డితో పాటు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## మృతుల కుటుంబాలకు భరోసా

**ప్రజాపక్షం/ఆత్మకూరు :** మండలంలోని పలువురు మృతుల మృతుల కుటుంబాలను పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకష్ రెడ్డి,కుడ చైర్మన్ ఇనుగాల వెంకట్రమ్ రెడ్డి శుక్రవారం పరామర్శించారు.ఆత్మకూరు మండల కేంద్రంలోని గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బయ్య రాజు భార్య రజిత మృతి చెందగా ఆయన కుటుంబాన్ని పరామర్శించి మనో ధైర్యం కల్పించారు. అలాగే ఎన్ఎస్ఆర్ విద్యాసంస్థల అధినేత, పారిశ్రామిక వేత్త నాయినేని సంపత్ రావు తండ్రి రామారావు మృతి చెందగా సంపత్‌రావును పరామర్శించారు.అలాగే ఆత్మకూరు మండలానికి చెందిన బుచ్చి కొండ మల్ల రెడ్డి, కామారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ఎలగొండ లింగమూర్తి తల్లి సాంబమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ ఏరుకొండ రవిందర్, నాయకులు మార్క రజినీకర్ గౌడ్, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పరికరాల వాసు, మాజీ సర్పంచ్ నాగెల్లి సామ్యేల్, బరుపట్ల కిరీటి, తనువుల సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పూర్తి చేయాలి

**ప్రజాపక్షం/కౌడిపల్లి:** ఈ వర్షాకాలంలో గ్రామాల్లో అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సీజనల్ వ్యాధులు డెంగ్యూ తదితర వ్యాధులు ప్రభలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి అధికారులకు సూచించారు. శుక్రవారం మండల కేంద్రమైన కౌడిపల్లి లోని ఎంపీడీవో కార్యాలయం సమావేశ మందిరంలో ఎంపీపీ రాజు నాయక్ అధ్యక్షతన సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా సమావేశంలో గడిచిన మూడు నెలలు గ్రామాలలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను ప్రత్యేక అధికారులు సభకు వివరించారు. గ్రామాల్లో సభ్యులు మంచినీటి సమస్య విషయంలో ముద్రాజ్ పల్లి ఎంపీటీసీ ప్రవీణ్ సభ దృష్టికి తీసుకురాగా ఆర్డబ్ల్యూ ఎస్ డీఈ కిషన్ సమస్యను వెంటనే పరిష్కరిస్తానని సభాముఖంగా తెలియజేశారు. అనంతరం సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ వర్షాకాలం గ్రామాలలో ఆరోగ్య పరమైన సమస్యలు తలెత్తకుండా గ్రామాల్లో పర్యటించి సమస్యలు పరిష్కరించాలన్నారు. వర్షాకాలం సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గ్రామాలను శానిటైజ్ చేయాలని సూచించారు. అలాగే గ్రామాల్లో తాగునీటి సమస్య లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. సమావేశాలలో సభ్యులు సభా దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను వచ్చే సమావేశానికి వాయిదా వేయకుండా త్వరితగతిన పరిష్కరించాలని అన్నారు. జూలై 4 నాటికి ఎంపిటిసిల పదవి కాలం పూర్తి కావడం వస్తుందని సర్పంచుల పదవీ కాలం పూర్తయింది. కానీ బాధ్యతను మరవరాదన్నారు. ప్రజల్లో ఉండి ప్రజా సమస్యలపై దృష్టి కేంద్రీకరించి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. సర్పంచ్ ఎన్నికలు ఇప్పట్లో లేనందున గ్రామాల్లోని స్పెషల్ ఆఫీసర్లు ముఖ్యభూమికను పోషించాలని గ్రామాల సమస్యలను పై అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు ప్రజా ప్రతినిధులు అధికారులు సమన్వయంతో పని చేస్తేనే సమస్యలు పరిష్కారమవుతాయని హితవు పలికారు.